

బాల
(1945-1959)
విహంగ వీక్షణ సంపుటి
Abroad:
US $70
(Including packing and forwarding charges by Air Mail)
1311 పేజీల నాలుగు భాగాల సెట్ : వెల. రు. 558/- (పోస్టేజి ఉచితం)
Mode of Payment: M.O. / DD drawn in favour of "Vahini Book Trust"
payable at "Hyderabad" and sent to :
1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044
Ph : 040 - 2707 1500
వాహిని బుక్ ట్రస్ట్




వాహిని బుక్ ట్రస్ట్
1-9-286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

"BALA" Children's Illustrated Monthly




# బాల (1945-1959) విహంగ వీక్షణ సంపుటి

## ఈ బృహత్ సంపుటిలోని కొందరు అక్షర శిల్పులు

**న్యాయపతి రాఘవరావు (బాలన్నయ్య)    న్యాయపతి కామేశ్వరి (బాలక్కయ్య)**

| | | |
|---|---|---|
| బాపు | మాస్టర్ కుందు | చెరువు ఆంజనేయ శాస్త్రి |
| ముళ్ళపూడి వెంకటరమణ | పింగళి పరశురామయ్య | పిళ్కా సుబ్బారావు |
| ప్రభాకర్ | తెన్నేటి సూరి | తాపీ ధర్మారావు |
| అడపా రామకృష్ణారావు | సాలూరు రాజేశ్వరరావు | గోవిందరాజు రామకృష్ణారావు |
| జనమంచి రామకృష్ణ | ఉత్పల సత్యనారాయణాచార్య | వింజమూరి లక్ష్మి |
| చింతా దీక్షితులు | ముల్లంపల్లి సోమశేఖర శర్మ | గోపరాజు సమరం |
| పేకేటి శివరాం | కొండేపూడి వ్యాఘ్రేశ్వరరావు (స్వామి చిత్రానంద) | పురాణపండ రాధాకృష్ణ |
| శ్రీవాత్సవ | బొడ్డుపల్లి పురుషోత్తము | ఎస్. సదాశివ |
| శ్రీరంగం నారాయణబాబు | నీలంరాజు మురళీధర్ | మసూనా |
| బుజ్జాయి | కె. సభా | వాకాటి పాండురంగరావ్ |
| మంచాళ జగన్నాథరావు | శిష్ట్లా ఉమామహేశ్వరరావ్ | ఎస్. మునిసుందరం |
| నిట్టల శ్రీరామమూర్తి | గిడుతూరి సూర్యం | గోటేటి శ్రీరామారావు |
| నార్ల వెంకటేశ్వరరావు | ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మ | నాగభైరవ కోటేశ్వరరావు |
| పన్యాల | సూరిశెట్టి సాంబశివరావ్ బాక్షీ | వై.ఆర్. గాంధీ (వై. రాంబాబు & శాయి) |
| వెంకట పార్వతీశ కవులు | 'నానా' (నద్దాది పాపయ్య) | వెల్లటూరి పూర్ణానంద శర్మ |
| బి.వి.ఎస్. రామారావు | సెట్టి ఈశ్వరరావు | బాసాని సుదర్శన రెడ్డి |
| జి. రామకృష్ణారావు | పి. భానుమతీ రామకృష్ణ | శిష్ట్లా జగన్నాథం |
| వేటూరి ప్రభాకర శాస్త్రి | క్రొవ్విడి రామం | యద్దనపూడి సులోచనారాణి |
| కనుపర్తి వరలక్ష్మమ్మ | నండూరి రామమోహనరావు | నల్లా దత్తాత్రేయులు |
| బాలాంత్రపు వెంకటరావు | శ్రీశ్రీ | 'లతిక' |
| గిడుగు వేంకట సీతాపతి | ఆరుద్ర | మునిమాణిక్యం |
| వేలూరి సహజానంద | మహీధర నళినీమోహన్‌రావు | ఎం. శంకర్రావు (బాలి) |
| అవసరాల రామకృష్ణారావు | చామర్తి కనకయ్య | పెద్దాడ రుక్మిణి |
| బాలాంత్రపు రజనీకాంతరావు | | బి.వి. సత్యమూర్తి |

**1311 పేజీల నాలుగు భాగాల సెట్ :: వెల రు. 558/- (పోస్టేజి ఉచితం)**

**Abroad: US $70** *(including packing and forwarding charges by Air Mail)*

Mode of Payment: M.O./D.D. drawn in favour of "Vahini Book Trust" payable at "Hyderabad" and sent to : 1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044 Ph: 040-2707 1500










































సంపుటి : 5
సంచిక : 8
నవంబర్: 2005

పేజీలు : 100
వెల : రూ. 20/-

# రచన

ఇంటింటిపత్రిక

ముఖచిత్రం : **నరకాసుర సంహారిణి సత్యభామ** చిత్రకారుడు : **కీ.శే. మొక్కపాటి**

చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ): 27077599
*email : rachanapatrika@hotmail.com, talpasai@rachana.net* *www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

అనగనగా ఒక మంచికథ
అర్థం కాని మానవ గాథ - కాళీపట్నం రామారావు ... 12
ఉత్తరాయనం - ఎమ్మెస్వీ గంగరాజు ... 17
నిబద్ధత - చావా శివకోటి ... 26
టర్నింగ్ పాయింట్ - సుధారమ ... 32
కథాపీఠం :: ఎదలో ఒక పొదరిల్లు - శ్వేతాంబరి ... 43
కథాప్రహేళిక :: దారం తెగిన గాలిపటం
- భాగవతుల రామారావు ... 52
అవునా? - అనామకుడు ... 60
అనువాద కథ :: నాకో పసిబిడ్డ కావాలి ... 64
హిందీ : గిరిరాజ్ కిషోర్
స్వేచ్ఛానువాదం : సిహెచ్. శ్రీనివాసమూర్తి
సర్‌ప్రయిజ్ -బి.వి. రమణరావు ... 72
ఒక పిట్టకు రెండు దెబ్బలు
- అవసరాల రామకృష్ణారావు ... 85
మొక్కు - సురేంద్ర కె. దారా ... 88

## కవితాలంకారికులు

ఎస్.ఎస్.వి. రమణరావు ... 24
ఆచార్య కడప రమణయ్య ... 31
నిశాపతి ... 42

## ప్రత్యేక రచన

కవి, కళాతపస్వి మొక్కపాటి రంగుల కల
- కస్తూరి భాస్కరరావు ... 68

## శీర్షికలు

ఉత్తర రచన ... 6
పజిలింగ్ పజిల్ ... 8
నిర్వహణ : సత్యం మందపాటి
మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం ... 11
సాహితీవైద్యం - వసుంధర ... 35
అమృతవర్షిణి - కె.వి. రమణ ... 59
రచనా సమీక్ష ... 92

## సీరియల్ రచనలు

వీర విక్రమార్కము (అను)
బొమ్మలు చెప్పిన కథలు - పాలెపు బుచ్చిరాజు... 20
ముత్యాల పందిరి - డా॥ పోరంకి దక్షిణామూర్తి... 78
అమెరికాలక్షేపం - వంగూరి చిట్టెన్ రాజు... 96

❀ ❀ ❀

శ్రీమతి నరశిపురం ఆదిలక్ష్మి
విశ్లేషణాత్మక నవలల పోటీ ఫలితాలు ... 25

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**

శాండిల్య మార్కెటింగ్
5-4-670, నాంపల్లి స్టేషన్ రోడ్,
హైదరాబాద్-500001
ఫోన్:24614641, 24602491

***సంపాదకుడు***

వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి

***అసోసియేట్ ఎడిటర్***

'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

# సహస్ర పూర్ణ చంద్రోదయ దర్శనం చేసుకున్న శ్రీ కాళీపట్నం రామారావు మాస్టారు

**ఒ**క వ్యక్తి జీవిత కాలంలో నిజంగా ఎన్ని పూర్ణచంద్రులను స్వయంగా వీక్షిస్తాడో చెప్పలేంగానీ, సహస్ర పూర్ణిమల కాలం గడచిన పిదప 'సహస్ర పూర్ణ చంద్ర దర్శనం' చేసుకున్నారని వారిని అపురూపంగా తలుచుకుని గౌరవించుకోవడం మన సంప్రదాయం. ఆ భాగ్యం కొందరికే దక్కుతుంది. సమాజంలో వారొక ప్రముఖులైతే అది ఆ ఒక్కరి కుటుంబానికే పరిమితం కాదు. అలాంటి వారిలో కారా మాస్టారు ఒకరు. ఈ విశేషం వారి కుటుంబ సభ్యులతో పాటు సాహితీప్రియులందరికీ అత్యంత ప్రీతిపాత్రమైనది.

వయసు పైబడుతున్న కొద్దీ బరువు బాధ్యతలను తగ్గించుకోవాలనీ, విశ్రాంతి తీసుకోవాలనీ, కోరుకోవడం మానవ నైజం. అలాంటి నిర్ణయమే మాస్టారు తమ సప్తతి వేడుకల్లో (9.11.1994) ప్రకటిద్దామనుకునీ, ఆ సందర్భంలో అందిన శ్రీ మహీధర రామమోహనరావుగారి ఉత్తరం ప్రభావంతో తమ నిర్ణయాన్ని వాయిదా వేసుకున్నారు. అది తెలుగు కథాసాహిత్యానికి ఓ వరమయింది.

ఆ తర్వాత 'శ్రీకారానికి పురస్కారం' పేరిట అందుకున్న 'జనపీఠ' అవార్డు (9.11.96) వారిని 'కథానిలయం' స్థాపనకు పురిగొల్పింది. 'వటుడింతై...' అన్న చందాన 'కథానిలయం' ఏడాదేడాదికీ సుసంపన్నం అవుతూ వస్తోంది. కొందరంటారు – ఒక యూనివర్సిటీ, ఒక ప్రభుత్వ సంస్థ చేయాల్సిన పని మాస్టారు చేశారని. అది అసంబద్ధం. ఆ సంస్థలకి ఇలాంటి ఆలోచనే రాదు. వచ్చినా ప్రయత్నిస్తే కప్పలతక్కెడగా తయారయి ఉండేదనడంలో ఏమాత్రం సందేహం ఉండక్కర్లేదు. కేవలం తమకి ప్రీతిపాత్రమైన కథాప్రక్రియను ఒకచోట క్రోడీకరించాలన్న మాస్టారి నిష్కామ ప్రయత్న ఫలితమే ఈనాటి 'కథానిలయం'. 'జరగాల్సిన పనిలో అరవై శాతం మాత్రమే జరిగింది – అందరు కథకులూ సహకరించడం లేదు' అన్నది మాస్టారి నిరంతర చింతన.

మాస్టారి సమక్షంలో మాత్రమే పూనకం వచ్చిన గణాచారులుగా హడావిడి చేసేవారు ఒక రకం. పరోక్షంలో కూడా మాస్టారి సేవా కార్యక్రమానికి తోడ్పడేవారు మరొక రకం. ఈ రెండు రకాల వారినీ సమతూకంతో వెన్ను నిమిరే తత్వం మాస్టారిది. అందుకే 'మానవ జన్మ ఎత్తితే దేవుడు కూడా మాస్టారికి నమస్కరించి తీరవలసిందే' అని రావిశాస్త్రిగారు ఆనాడు అని ఉంటారు.

ఈ 82వ జన్మదినోత్సవ సందర్భంలో మాస్టారికి పూలగుత్తులు అందించడం, గ్రీటింగ్స్ పంపడం, సన్మానాలు చేయడం కన్నా 'కథానిలయం'లో మిగిలిపోయిన పనిని, వీలయినంత వరకూ, పూర్తి చేయడానికి కథకులందరూ తమ వంతు కృషిని తాము చేయడమే మాస్టారికి నిజమైన ఆనందానుభూతిని మిగులుస్తుందనుకుంటున్నాము.

మాస్టారు మరో మూడు వందల పున్నములను దర్శించాలని కథాభిమానులందరి తరపునా మనఃపూర్వకంగా కోరుకుంటూ.....

**156**

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# కవి, కళాతపస్వి మొక్కపాటి రంగుల కల



**మొక్కపాటి కృష్ణమూర్తి** (1910 – 1962)

*స్కెచ్ : కస్తూరి భాస్కరరావు*




'**కొం**డ ప్రక్క
ఏటి ఒరె
ఏమిటి చూస్తావు కవీ!
రాతి ఎదల
ఏటి నడల
మనిషి కొరకు
మాట ఒకటి
వెతుకుతున్నాను సఖుడ!
పులుగు కేక
మెయిలు రేక
ఏమిటి వింటావు కవీ!
పులుగు బాట
మెయిలు నోట
మనిషి కొరకు
పాట ఒకటి
బేరమాడేను సఖుడా!
పూల మోజు
ఈల పోజు
ఏల విడవలేవు కవీ!
పూల స్నేహ మీల
మోహ మెంతైనా
మనిషి కిపుడె
వలసి వున్నాది సఖుడ!"

ఇది కళాతపస్వి శ్రీ మొక్కపాటి కృష్ణమూర్తి సాక్షాత్కరించుకున్న రంగుల కల! భావకవిగా, సహృదయుడుగా, చిత్రకళారంగంలో బహుముఖంగా కృషి చేసిన కల్పనకు ఈ చిరుగీతం మచ్చుతునక! సౌందర్యారాధన, అద్భుతమైన రూపచిత్రణ, అనుభవైకవేద్యమైన భావ పరంపర వారి ప్రత్యేకత!

ఏ యుగంలోనైనా ఋతువులు, పూవులు, పరిమళాలు, మనో ధర్మాలూ సమానమే. సౌందర్య ప్రతిపాదికమైన కళాఖండాల సౌంద ర్యాన్ని ఆస్వాదించటానికి దేశం, కాలం, అవధులు లేవు. లలితకళల్లో సంగీతం, చిత్రలేఖనం ఎటువంటి పామరుడినైనా తేలికగా రంజింప చేస్తాయి. వర్ణచిత్రాలు నయనాభిరామమై అందరూ చూచి ఆనందించ గలవి.

కవీ, కథకుడూ ఎంతో ప్రయత్నించి కృషి చేస్తే గాని సామాన్య మానవుల హృదయాల్ని హత్తించలేని భావాల్ని, చిత్రకారుడు సులువుగా తన రేఖాచాతుర్యంతో, రంగుల పొందికతో అందించ గలుగుతాడు. సౌందర్యానుభవాన్ని తూలికా విన్యాసంతో తేలికగా విశదీకరించవచ్చు!

ఉషాకన్య స్వప్నంలో చూచిన ప్రియుడి చిత్రాన్ని సఖి చిత్రలేఖ ఊహించి దివ్యంగా చిత్రించిందట. భాష పుట్టుక పూర్వం నుంచీ భావాల్ని వ్యక్తీకరించటానికి చిత్రలేఖనం మంచి సాధనం అని మన పూర్వులేనాడో గ్రహించారు. విభిన్న మత ధర్మాల్ని, సిద్ధాంతాల్ని వ్యాపింప చేయడానికి ధర్మ గ్రంథాలూ, ప్రవక్తలూ చేయలేని పనిని శిల్పులు, చిత్రకారులే చేయగలరన్న రహస్యం బౌద్ధులు, జైనులు ఏనాడో తెలుసుకున్నారు. జాతక కథల రూపంగా అజ్ఞాత శిల్పులు, చిత్రకారులే చేయగలరన్న రహస్యం బౌద్ధ, జైన మతాలు సృష్టించిన కళాప్రతిభ మహోన్నతం!

కృష్ణమూర్తిగారి చిత్రాల్లో పౌరాణిక కథానాయికలు, గ్రామీణ ప్రకృతి సౌందర్యం కావ్యాల్లో వర్ణించిన దానికంటే మిన్నగా కన్పిస్తుంది. ప్రశాంత హిమాలయ సానువీధిని మహాశివుడు నిశ్చల సమాధిలో నుండగా, ఆయన పాదాల చెంత సేవ చేస్తున్న పార్వతి – అనుంగు తనయ గౌరిని తన తొడ మీద కూర్చోపెట్టుకుని ఆమెతో బాటు వరుడికి అప్పగించే వరకట్నమా – అన్నట్లు మణి మంజూషి

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

## కస్తూరి భాస్కరరావు

**ఏ సంపుటి / సంకలనంలోనూ ప్రచురింపబడకుండా అజ్ఞాతంలో ఉండిపోయిన కథ!**



# అర్థంకాని మానవగాథ

కాళీపట్నం రామారావు

నారాయణగారి తత్వం ఆయన బ్రతికి నన్నాళ్ళే కాకుండా చనిపోయాక కూడా ఆశ్చర్యకరమే అయింది ఆ గ్రామవాసులకు.

ఇప్పటికి పదిమేనేళ్ళ క్రిందట తనూ,




భార్యా, యిద్దరు పిల్లలతో వచ్చాడు ఆ గ్రామం. ఆ సరికి పెద్ద కుర్రాడికి ఏడేళ్ళూ, చిన్నవాడికి అయిదేళ్ళూ వుంటాయి.

సహజ కౌతుక స్వభావులయిన పల్లీయులు అతని చరిత్ర తెలుసుకోడానికి అనేక రకాల ప్రయత్నాలు చేశారు. కాని విఫలులయ్యారు. భోగట్టాలు లాగడంలోనూ, ప్రచారం చేయడంలోనూ అసాధారణ ప్రజ్ఞగల స్త్రీ జనమే – విఫలులయ్యారు.

ఇందులో కీటుకేమంటే నారాయణగారు గాని, ఆయన భార్యగాని ఎన్నడూ ఉబుసుపోక కోసరం బయటకు వచ్చేవారు కారు. పోతే మిగిలిన మార్గం ఆ పిల్లలను కంగించ

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

ఆగస్టు 'రచన'లోని వి. రామలక్ష్మిగారి కథ 'ధార' చాలా బాగుంది. సమకాలీన సమాజంలోని సమస్యలను ప్రతిబింబించడం, వాటికి చక్కని పరిష్కార మార్గం చూపించడం; సార్వకాలిక, సార్వత్రిక సత్యాలను పాఠకుడికి గుర్తు చెయ్యడం, మానవత్వాన్ని పెంపొందించడం – ఇవన్నీ మంచి కథ కుండే లక్షణాలనుకుంటే 'ధార' ఈ మధ్యకాలంలో వచ్చిన, ఇలాటి కథా వస్తువుతో తప్పకుండా రావలసిన, ఒక ఉత్తమ కథ. అందుకే చదివాక కూడా మనస్సులో మెదుల్తూనే ఉంది.

ఈనాడు మన ఆంధ్ర రాష్ట్రంలోని తల్లిదండ్రులు మెడిసిన్, ఇంజినీరింగ్ పోటీ పరీక్షల విషయంలో పిల్లలను ఎంత తీవ్రమైన ఒత్తిడికి గురి చేస్తున్నారో ఈ కథలో చక్కగా చిత్రించడం జరిగింది. ఇతర కోర్సుల్లో చేరి చదువుకున్నా కూడా మంచి ఉద్యోగావకాశాలున్నాయనీ, ఎమ్సెట్లో పై ర్యాంకు రావడమే జీవిత పరమావధి కాదనీ మంచి సందేశం ఇవ్వబడింది. ఆత్మకు మరణం లేదనే శాశ్వత సత్యం జోడింపబడింది. జీవనది లాగా జీవితం ఒక సజీవ ధార అనీ, ఎటువంటి ఆటుపోట్లనైనా తట్టుకొని బతుకును కొనసాగించాలనీ చెప్తున్న యీ కథ పేరు 'ధార' సార్థకమైంది. రచయిత్రికి అభినందనలతో...

– ఎమ్.వి. లక్ష్మి (ఘజియాబాద్)

'అర్ధానుస్వారం' (అనగనగా ఒక మంచి కథ) చాలా బాగుంది. అలాగే నిశాపతిగారి 'నేతిగిన్నె' మరో మంచి కథ. జి.సి. జీవిగారి 'రచనలె చాలు రామా' వ్యంగ్య భరితంగా వుంది. కార్టూన్లలో గోపాలకృష్ణగారి సంగీత సాధన ఉత్తమంగా వుంది. 'మేషప్రణయోపాఖ్యానం' కౌముదిలా ఆహ్లాదకరంగా వుంది. ఇవన్నీ అందించిన 'రచన' కలకాలం కొనసాగాలి.

– ఆర్. గౌరీపతిశాస్త్రి (విశాఖ)

సెప్టెంబరు సంచికలో 'తెలుగులో తొలి ప్రహసనాలు' శ్రీమతి దామరాజు లక్ష్మిగారి వివేష రచన విశేషమే అనిపించింది.




ప్రామాణికంగాను, సమగ్రంగాను బాగున్నది. కార్టూనులన్నీ బాగున్నాయి. కథాపీఠం పురస్కారమందుకున్న శ్రీకండ్లకుంట శరత్ చంద్రగారి కథ 'దూరపు కొండలు గరుకు' చాలా బాగుంది. వీరికి నా అభినందనలు.

– కే॥వేం॥ విజయలక్ష్మి (మహాడ్)

ప్రపంచంలోని ప్రతిమనిషి తన అంతరాత్మ చెప్పినట్లు నడుచుకోవాలనే విషయం ప్రయోగాత్మకంగా చెప్పిన శ్రీ సిహెచ్. శ్రీనివాసమూర్తిగారి స్వేచ్ఛానువాదం 'దేవుడితో ఒక వారం' చక్కని శైలిలో సాగి ఆలోచింపచేసే విధంగా వుంది. వారి నుండి మరిన్ని కథలు రావాలని కోరుకుంటున్నాను.

మాకు అక్టోబరు–05 సంపాదకీయంలో చెప్పినట్లు మంచికథలు ఎప్పుడూ ఉంటాయి. క్రియేటివ్ జీనియస్‌లు – వారికి ఆర్థిక బంధాలు అడ్డు తగులుతుంటాయి. మీరు కథాసాహిత్యానికి చేస్తున్న సేవకు మా ధన్యవాదాలు.

– కె.వి.వి.సత్యనారాయణ (ఖమ్మం)

'నాయనమ్మ మురుగులు' కథలో నాయనమ్మ మురుగులు తాకట్టు నించి విడిపించి తెచ్చుకొని జ్ఞాపకార్థం ఉంచుకున్నట్టు ముగిస్తే బాగుండేది. 'ధార' కథలో యువతి యువకులకి మంచి సందేశం ఉంది. 'అర్ధానుస్వారం' కథలోలాంటి సెల్వ నాయిగం బోటి వాళ్ళు లేకపోలేదు. నాతోటి వడ్రంగం క్రాఫ్టు టీచర్ ఒకాయన ముప్ఫయి ఏళ్ళు ఒక్క కర్ర ముక్క చెక్క కుండా ఉద్యోగం చేశాడు. అతని పనల్లా కొత్తగా వచ్చిన హెడ్ మాస్టర్లకందరికి అన్ని సౌకర్యాలు చేకూర్చడం. ఏడాదికి ఒకసారి బజారు నుంచి తెచ్చిన కర్ర సామాన్ల ఎగ్జిబిషన్ కూడా ఏర్పాటు చేసేవాడు. అవన్ని విద్యార్థులతో చేయించానని చెప్పేవాడు. ఇలాంటి "పట్టు" పరిశ్రమలో ఆరితేరినవారు ప్రతి డిపార్టుమెంటులో ఉన్నారు.

– కె.రామారావు (హైదరాబాద్)

అక్టోబర్ 'రచన' అందింది. అందులో "అ' అంటే అమ్మ కథ" మా అక్కయ్య 'అనూరాధ' రాసింది. నీళ్ళు నిండిన కళ్ళతో చదవాల్సి వచ్చింది. మా కుటుంబ జ్ఞాపకాల్ని గుర్తు చేసే ఈ కథ మీకు పంపానని చెప్పింది నాతో. తను ఈ సంవత్సరం జూన్ 13న యాక్సిడెంట్‌లో పోయింది. తను రాసిన అన్ని కథల్లోకీ బాగా నచ్చింది నాకు. తనే వుంటే చూసుకుని సంబరపడిపోయేది. ప్రచురించినందుకు ధన్యవాదాలు.

– శివరామకృష్ణ (తణుకు)

*(మీరందించిన కబురు చాలా విషాదాన్ని మిగిల్చింది. మీ కుటుంబ సభ్యులందరికీ మా సానుభూతి తెలియజేసుకుంటున్నాము. అనూరాధగారి కథ 'అత్తారింటికి దారేది?' (జనవరి 2002) గురించి ఇప్పటికీ తల్చుకుంటూ ఉంటాము. అచ్చ తెలుగుతనం పరిమళించిన కథ అది. – సం॥)*

'బాల విహంగ వీక్షణ సంపుటి' మా ఇంట్లో ఉన్న చిన్నపిల్లలందరి చేతా చదివించాలని, నేను, నా బాల్యంలోకి వెళ్ళాలని కొన్నాను. అలాగే అందరి చేతా వరసగా చదివిస్తున్నాను. ముందు నేను అక్షరం విడకుండా చదివాను. ఆ రోజుల్లో సరుకులు కట్టిన కాగితాలు చదవడంతో ఆరంభమైన నా పఠనా వ్యాసంగం, ఎన్నో పుస్తకాలు చదివింపచేసింది. ఇంకా కొని చదువుతూనే ఉన్నాను. పుస్తక పఠనం మనం చెప్పలేని భావాల్ని ఇతరుల రచనలలో మనల్ని ప్రతిబింబింపచేస్తుంది. మనకొక మార్గాన్ని నిర్దేశిస్తుంది. అలాగే 'బాల' ఇప్పుడు చదువుతుంటే అంతర్లీనంగా ఎన్ని సందేశాలు బాలవాక్కులో! బాల పిల్లలకే కాదు, వృద్ధులకు కూడా ఎంతో ప్రశాంతతని కలిగిస్తోంది – వాళ్ళ బాల్యంలోకి ప్రవేశించి! నేనైతే నా బాల్యంలోకి వెళ్ళి, నన్ను ప్రోత్సహించిన ఆ

చిన్ని సంఘటనను, నా చేత వ్రాయించిన నా స్నేహితురాలు మాణిక్యం తిలక్‌ని తలుచుకోని క్షణం లేదు. ఆమె ఎడ్రస్ తెలియక, చాలా బాధపడుతున్నాను. ఆమె విదేశాలకు వెళ్ళిపోయాక వాళ్ళ వారెవరూ నాకు తటస్థపడక దూరం అయ్యాము. బహుశా ఆమె కూడా ఈ 'బాల విహంగ వీక్షణ సంపుటి' చదివితే, నాకు ఉత్తరం రాస్తుందేమో! ఏది ఏమైనా 'బాల విహంగ వీక్షణ సంపుటి' ఈ రోజుల్లో ప్రతి చిన్న పిల్లలతో చదివింపచేయాలి. ఎందుకంటే 10 సంవత్సరాల క్రిందట పుట్టిన పిల్లలకు నేటి 'బాల్యం'లో స్వేచ్ఛ లేదు కాబట్టి.

– పెద్దాడ రుక్మిణి *(సికానగర్)*

నా కథ 'వీడ్కోలు' 'సిలికానాంధ్ర–రచన'లు నిర్వహించిన కథల పోటీలో ప్రత్యేక బహుమతికి ఎంపికైందనే సమాచారం 'రచన'లో చూసి పులకించి పోయాను. నడక నేర్చుకుంటున్న పసిబాలుడు ఏకంగా ఎవరెస్టు శిఖరాన్నధిరోహించినంత సంబరం కలిగింది.

సంపాదకీయంలోని చివరి వాక్యాలతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. అయితే పత్రికలిచ్చే పారితోషికాలు ఏ మాత్రమో ఎరిగిన మన తెలుగు రచయితలు ఇన్‌కమ్ కొరకు రచనలు చేస్తారంటే నమ్మలేం. 'రచన'లో కథ అచ్చు కావడం అంటే తమ ప్రతిభకు అగ్నిపరీక్షగా భావించి సాహసం చెయ్యలేకపోతున్నారేమో?

మీకు, న్యాయనిర్ణేతలకు, బహుమతి ప్రదాతలకు, సిలికానాంధ్ర వారికీ మన: పూర్వక ధన్యవాదాలు.

– ఇలపావులూరి మురళీమోహన్‌రావు *(హైదరాబాద్)*




వినాయక చవితికి ప్రత్యేక హాస్య సంచికలు వెలువరించడం పూర్వం నించి వస్తున్న ఆనవాయితీ. 'రచన' ఆ సంప్రదాయాన్ని సెప్టెంబరు సంచికలో కొనసాగించింది – అలా అని ప్రకటించకుండా! (1) కళోపాసన (2) అమెరికాలక్షేపం (3) రెండు అంతర్లోకాలు (వ్యంగ్య చిత్రణ) (4) తెలుగులో తొలి ప్రహసనాలు (విశేష రచన) హాస్య వ్యంగ్య రచనలతో పాటు కార్టూన్లు కూడా ప్రత్యేక హాస్య సంచికనలంకరించడం మాకు ఆనంద దాయకమైంది.

చలం 'పురూరవ' గురించిన విశ్లేషణ చాలా బాగుంది. ఒకే విషయాన్ని భిన్న కోణాల నించి స్పృశించడం ఈ సంచికలో కనిపిస్తుంది. 'రాళ్లెత్తిన కూలీలు' కథ మూలాలు అమృతవర్షిణి – 'ఆత్మీయత'లో గోచరిస్తుంది.

కథాపీఠంలో 'దూరపు కొండలు గరుకు!?'. చూడగలిగితే సినారె కవితలు ప్రత్యేకంగా ప్రశంసార్హాలు. వైవిధ్యభరితమైన రచనలతో సెప్టెంబరు సంచిక సమగ్రంగా రూపొందించిన సంపాదకవర్గానికి అభినందనలు.

– ఆర్. గౌరీపతిశాస్త్రి *(విశాఖ)*

వచ్చే సంచికలోని కొందరు కథకులు:

**సత్యం మందపాటి, కామేశ్వర పావనరాం, యర్రమిల్లి విజయలక్ష్మి, జయంతి కావేరిమణి,**

**వారణాసి నాగలక్ష్మి, పంజాల జగన్నాథం, శ్రీఉదయిని,**

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | అమెరికా బేతాళుడి కథలు *(రెండవ ముద్రణ)* | సత్యం మందపాటి | . . . | రు. 30-00 | రు. 25-00 |
| 2. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 3. | తెలుగువాడు పైకొస్తున్నాడు-తొక్కేయండి! | సత్యం మందపాటి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 4. | చెట్టు క్రింద చినుకులు | సత్యం మందపాటి | . . . | రు. 54-00 | రు. 45-00 |
| 5. | గవర్నమెంటాలిటీ కథలు | సత్యం మందపాటి | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 6. | మేడ్ ఇన్ అమెరికా | సత్యం మందపాటి | . . . | రు. 54-00 | రు. 45-00 |
| 7. | కథామహల్ - (1999) | 37 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 8. | నేనూ-చీకటి (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 10. | కథామహల్ - 2001 | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 11. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 12. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 13. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 14. | డా॥ చిత్తర్వు మధు కథలు | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 15. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 16. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 17. | ఎన్నారై కథలు | సత్యం మందపాటి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 18. | చీకటిలో చందమామ *(నవల)* | సత్యం మందపాటి | . . . | రు. 45-00 | రు. 35-00 |
| 19. | జనారణ్యం *(జనాభా సమస్య మీద సాధికార కథా వ్యాసావళి)* | ఎలక్ట్రాన్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 20. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 21. | గణిత విశారద *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 22. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 23. | శ్రీ తిరుపతి వేంకటేశ్వర వచనములు - శ్రీకృష్ణహేల | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 45-00 | రు. 35-00 |
| 24. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 25. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 26. | ఆత్మధృతి | ఆదూరి వెంకట సీతారామమూర్తి | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 27. | వెలుగు వాకిట్లోకి.... | శ్రీరాజ్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 28. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 29. | మధుమేహంపై విజయపథం | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 30. | బంగారు రోజులు *(నవల)* | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 31. | నివేదన *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్ | . . . | రు. 30-00 | రు. 25-00 |
| 32. | ఇరాక్ డైరీ | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 33. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 34. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 35. | పసిడి మనసులు | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 36. | అమెరికా తెలుగు కథానిక | 29 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 37. | వెన్నెల కురిసిన రాత్రి | అక్కినపల్లి సుబ్బారావు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 38. | కథ కంచికి.... | ఎం.ఎస్. ప్రకాశరావు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 39. | కలకాలం నిలిచేది | తటవర్తి రామచంద్రరావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 40. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 41. | అర్ధానుస్వారం | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 42. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 43. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 44. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P.** పద్ధతి లేదు. DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్‌ట్రస్ట్

1.9.286/3 విద్యానగర్. హైదరాబాద్ 500044

# శ్రీమతి నరశిపురం ఆదిలక్ష్మి విశ్లేషణాత్మక నవలల పోటీ ఫలితాలు

## మొత్తం బహుమతులు :: రు : 70,000/-

ఏడు నెలల సుదీర్ఘ సమయం యిచ్చి నిర్వహించిన ఈ పోటీకి, మేం ఊహించినట్లుగానే, తక్కువ సంఖ్యలోనే నవలలు అందేయి. అందుకు ముఖ్యకారణం 'విశ్లేషణాత్మక నవలలు' అని సరిహద్దు నిర్దేశించడమే ననుకుంటున్నాము. పోటీకి వచ్చిన వాటిలో నలభై శాతం మాత్రమే మేం నిర్దేశించుకున్న ప్రమాణాలకి కొంతలో కొంత దగ్గిరగా ఉన్నాయి. కొన్ని ఫర్వాలేదనిపించాయి. మరికొన్ని చదవడానికి చాలా కష్టపడాల్సి వచ్చింది. పోటీకి వచ్చిన ప్రతి ఒక్క నవలనీ పూర్తిగానూ, జాగ్రత్తగానూ చదవడం జరిగింది. కొంతమేరకైనా నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోగలిగిన మూడు నవలలను సమాన బహుమతులకు ఎంపిక చేయడం జరిగింది. అవి *(అకారాది క్రమంలో)* –

- **ఆ తోటలో ఆరాధనాలయం – వసుంధర**
- **కలలు కాజేయకు – శ్రీఉదయిని**
- **గ్లేషియర్ – మంథా భానుమతి**

విజేతలకు అభినందనలు! విజేతలు ముగ్గురికీ బహుమతి మొత్తం (రు. 23,333/- చొప్పున) త్వరలో పంపడం జరుగుతుంది.

ఈ పోటీలో పాల్గొని విజయవంతం చేసిన రచయితలందరికీ, పేరు పేరునా, కృతజ్ఞతలు!

**న్యాయనిర్ణేతలకు కృతజ్ఞతాభివందనాలు!**

***ప్రచురణ :*** బహుమతి పొందిన మూడు నవలల ప్రచురణ, వరుసగా, రాబోయే సంక్రాంతి; ఉగాది; దసరా సంచికలలో ప్రారంభమవుతుంది.

***గమనిక :*** *మిగతా నవలలను ఆయా రచయితలకు (తగినంత పోస్టేజి పంపిన వారికి మాత్రమే) తిప్పి పంపడం జరిగింది.*

**అందరికీ దీపావళి శుభాకాంక్షలు!**

– సంపాదకుడు